
# మాయా మేయ జగంబు

ఇచ్ఛాపురపు రామచంద్రం



సినీనగరంలో...సినిమావాళ్లు సీక్రెట్‌గా రెస్ట్ తీసుకునే స్టార్‌హోటల్. దానికెదురుగానే మరో హోటలు. ఆ హోటల్ ఆవరణలో ఆటో ఆగడమేమిటి, లాంజ్‌లో బెల్‌బోయ్ పరుగుపరుగున ఎదురువెళ్లాడు. ఆటోలోంచి అతను దిగుతూంటే విన మ్రంగా వొంగి "నమస్తే డైరెక్టర్ సాబ్" అంటూ స్వాగతిం చాడు, ఆటోఫేర్ చెల్లించేసి.

"ఉష్ !" చికాకుపడ్డాడు సదరు డైరెక్టరు. "నేనెవరో నాపరిస్థితేమిటో మరిచిపోయావా?"

"సారీసర్. ఒక గొప్ప డైరెక్టర్‌నాహ్వానించే ఆనందంలో వొళ్ళూ, మెదడూ వశం తప్పాయి. తప్పే మీరెవరో, యిక్క డి కెందుకొచ్చారో ఎవరికేనా తెలిసిపోతే యింకేమయినా ఉందా?"

"ఊ" అంటూ అతను క్యాప్‌ని ముందుకు లాక్కు న్నాడు - ముఖం కనపడకుండా.

"రండిసార్. మీరెవరికంటా పడకుండా రహస్య మార్గంలో రూముకి తీసుకెళ్తాను-"

"ఫరవాలేదు కద?"

"నాకు తెలియదా సార్? ఎన్నో నెలల నుంచి వస్తు న్నారు. ఒక్కసారయినా ఏమైనా తిరకాసొచ్చిందా! ఎవరినెలా చూసుకోవాలో నాకు తెలుసు సర్. ఒక ఏడాదిలో వరసగా ఏడు హిట్లిచ్చిన గ్రేట్ డైరెక్టరు మీరు. మూర్తి బొమ్మ బంగారు దిమ్మ అని సినీఫీల్డు పలునోళ్ల ప్రశంసించే డైరెక్టరుని రిసీవ్ చేసుకోవడం తెలియకపోతే నా బతుకెందుకు సార్?" నొచ్చుకున్నట్ల న్నాడు బోయ్.

"సర్లే. పద" అంటూ అతని వెనుక నడవసాగాడు డైరెక్టర్. తననెవరేనా చూసేస్తారేమో అని భయంవల్ల కాబోలు తలవొంచుకుని బెరుకుబెరుకుగానూ, వడివ డిగానూ నడవసాగాడతను. బోయ్ అతన్ని నలుగురూ నడిచే రాజమార్గంద్వారాకాక - వెనక తోవలోంచి, లిఫ్ట్‌లోకాక మేడమెట్ల మీంచి తీసుకువెళ్లసాగాడు.

రూములో ప్రవేశించడమే తడవు, మూడంతస్తుల మెట్లెక్కిన అలసటతోనో, ఆయాసంతోనో అతను మంచంమీద అడ్డం పడిపోయాడు.

"క్షమించండి డైరెక్టరు సారూ. మీ రహస్యం కాపాడ డానికి మీకు మెట్లెక్కే శ్రమయివ్వక తప్పలేదు. కాని సారూ...మిమ్మల్నిక్కడ యిలా చూస్తే ఎవరూ మీర నుకోరు. మారువేషంలో ఉన్నట్లే ఉన్నారు"

డైరెక్టరేమీ అనలేదు. ఇంకా రొప్పుతూనే ఉన్నాడు. బోయ్ అతనిమీద జాలిపడుతున్నట్లు గ్లాసుతో చల్లని మంచినీళ్లు తెచ్చి అందించి-

"కాఫీ...టీ...కూల్‌డ్రింక్...విస్కీ...బీర్...రమ్..." ఏమైనా కావాలంటారా అన్నట్లు దండకం చదివాడు.

"కొంచెంసేపటివరకూ...ఏమీవొద్దు...విశ్రాంతిగా ఉండనీ. ఇందాకటి వరకూ షూటింగ్‌లో ఉండీఉండీ విసుగెత్తి పోయాను. ఏం చేసేది? హీరో ప్రకాషాయ్. అతను పెద్దహీరో. అతని పిక్చరుకు నాలుగయిదు సీన్లయి నా నేను సెట్‌లో ఉండకపోతే ఏడ్చిపోతాడు. అందరికీ నేనే కావాలి. ఛస్తున్నాననుకో.

"మీరు టాప్ డైరెక్టర్ కదా సార్? ఏస్ డైరెక్టరయ్యాక కొన్ని కష్టాలు తప్పవు సర్"

"ఏం కష్టాలో, ఏమిటో...ఆ...అన్నట్టు...చందా రాలే దూ?" వాచీ చూసుకుంటూ అడిగాడు ఏస్ డైరెక్టరు.

"చందా!...టాప్ హీరోయిన్!..."

"టాప్ హీరోయినూ, టాప్‌లెస్ హీరోయినే. చందా రావాలే యీపాటికి?"

"ప్రముఖ తార చంద!...ఇక్కడికి వస్తారా! నిజంగానే సార్?"

"రాక? నేనే రాగాలేనిది-చందాకాదు దానమ్మయినా రావలసిందే. అదెంత గొప్పహీరోయినయినా - నేనంత కంటే గొప్ప దర్శకుణ్ని. కానూ?"

"ఎందుక్కాదు సర్? మీ కంటే గొప్ప డైరెక్టరెవరున్నారు ఫీల్డు మొత్తానికివేళ? ఐతే చందాగారొస్తారన్నమాట! ఏమి నా అదృష్టం! సార్! వారూ యీ రూముకే వస్తారా?"

"నేనిక్కడుండగా మరే రూముకి వెళ్తుంది? వెళ్లగలదు? ఎన్నిగుండెలుండాలి, నన్నీరూములో ఉంచుకుని మరో రూములోకెళ్లడానికి?"

"నిజమే సార్"

"నువ్వు వెళ్లి ఆమె వొస్తుందేమో చూడు. వొచ్చి తీరు తుంది గడియోక్షణమో. గేటు దగ్గరే కారాపి చెప్పి - నన్నె లా జాగ్రత్తగా తీసుకొచ్చావో అలాగే ఆవిడనీ యీ రూము లోకి తీసుకురా. తరవాత కథ తరవాత చూద్దాం..."

"మంచి కథేనా సార్?" చిలిపిగా నవ్వాడు బెల్‌బోయ్.

"అతి చనువు తీసుకోకు-" గద్దించాడు డైరెక్టర్.

"క్షమించండి. పొరపాటయిపోయింది. మీరు గొప్ప డైరెక్టరని మరిచిపోయాను"

"సరే. జాగ్రత్త. చంద సినిమా తార. ఆమె అని తెలిసిందో జనాలకి పట్టపగ్గాలుండవు. ఆమే నేనూ...ఓ సుప్రసిద్ధ...టాప్ డైరెక్టరూ, టాప్ హీరోయినూ ఓ సాయంత్రం ఒకే హోటల్ రూమ్‌లో ఉన్నారని తెలిస్తే...రేపటి పత్రికలలో స్కాండల్స్ సంగతటుంచు. ఇప్పుడు హోటల్ నుంచి జనం మమ్మల్ని బయట పడ నిస్తారా?" నవ్వుతూ అడిగాడు.

"ఎంతమాత్రం పడనివ్వరని ఖచ్చితంగా చెప్పగల్ను సార్. టాప్ డైరెక్టరు, టాప్ హీరోయిన్... ఒక రూములో! అంటే...ఆకాశంలో ఒకేసారి వెలిగిపోతున్న సూర్యుడూ... వెన్నెల కురిపించే చందమామా - పక్కపక్కనిలాగ అత్య ద్భుతమే. ప్రజలు వెర్రెక్కిపోతారీ కాంబినేషన్‌కి..."

"అందుకే జాగ్రత్తని చెప్పడం...ప్రజల వెర్రితో విసుగెత్తి పోయింది. అనకూడదుకానీ యిప్పుడు ప్రజల వెర్రి ప్రాణసంకటంగా పరిణమిస్తూంది మాపాలిట. కారుచూసి పోల్చేసి చుట్టుముట్టేస్తూంటే...చచ్చేచావుగా వుంది. అందుకే..ఆ బాధలుపడలేకే డొక్కుకారరువు తీసుకోడ మో...టాక్సీలోనో, ఆటోలోనో దొంగలా రావడమూ. బహుశా...చంద కూడా తనకారులో రాదు. నా ఊహ- ఆటోలో వస్తుందని. అంతేకాదు. మేకప్ చేసుకోకుండా నో...మారువేషంలోనో రావొచ్చు ప్రజల బారి నుంచి తప్పించుకుందుకు. నువ్వు పోల్చగలవోలేదో?"

"ఫర్లేదు సార్. నా శక్తిని సామర్థ్యాన్ని శంకించకండి.

చందగారిలాటి అగ్రశ్రేణి తారనెంత మారువేషంలో ఉన్నా పోల్చిసుకోగలను. నేను సామాన్యుణ్ణికానుసర్"

"సరే ఆమె వొచ్చే వేళయింది. వెళ్లి తీసుకురా..."

"సార్! ఓ చిన్నమనవి. ప్రార్థన..."

"అన్నీ తరవాత. ముందామె కోసం వెళ్లు"

పరుగెత్తాడు బెల్‌బోయ్ అక్కడి నుంచి. అతను బయటకు వెళ్లడమేమిటి, గది తలుపువేసుకుని...సంచిలో భద్రంగా దాచుకున్న బీడీని అగ్గిపెట్టెని బయటకు తీశాడు. అద్దంలోకి చూసుకుంటూ పెద్ద ఫిలాసఫర్‌లా...గ్రేట్ డైరెక్టర్ గంభీరంగా నవ్వాడు.

"హుం! జీవితం చిత్రమయినది. ఒక గొప్ప డైరెక్టరుకి బీడీ కాల్చడం తెగయిష్టమంటే ప్రజలు హర్షిస్తారా? హర్షించరు. వాళ్లకోసమూ, తక్కిన వాళ్లకోసమూ స్టేటిక్స్ ప్రెస్ సిగరెట్లు కాల్చక తప్పదు. ఇలాటి ఏకాంతం దొరికితేనే బీడీ కోరిక తీర్చుకోడం. కాని - ఎన్నాళ్లకో తప్ప దొరకదే యిలాటి ఛాన్సు? హుం. పబ్లిక్ లైఫూ, గొప్పతనమూ ఎలాటి త్యాగాలను కోరతాయి!

క్షమించు బీడీ! నిన్నిలా దొంగతనంగా కాల్చవలసి వొస్తున్నందుకు. నీకన్యాయమే చేస్తున్నాను. కాని నన్నూ నా పరిస్థితినీ అర్థం చేసుకుని విశాల హృదయంతో క్షమించు-" అంటూ సినిమాలలోలాగ సీరియస్‌గా మోనీలాగ్ చెప్పి - కిటికీ తలుపు తెరిచాడు.

అవతల-సాయంత్రం. ఆకాశం. కొండలు. చెట్లు...

సినిమా సెట్టింగ్‌లా ఎంత బాగుంది దృశ్యం అనుకున్నాడు సినిమాటిక్‌గా మనసులో. గదిలోంచి బీడీ పొగపోయేలా ఫ్యాన్‌స్పీడ్ పెంచాడు. చందకి బీడీపొగ పడదు. తను బీడీ కాలుస్తాడని - ఆమె ఎంత తన మనిషే అయినా - చంద కెందుకు తెలియాలి? పొరపాటున ఆమె ఎక్కడయినా నోరు జారిందో తన పరువు బజారుపాలే. పిక్చరుకి ఏభైలక్షలు తీసుకునే ప్రసిద్ధ దర్శకుడు బీడీ కాలుస్తాడంటే - పత్రికల కది పతాక శీర్షికే ఔతుంది.

తలుపుమీద చప్పుడు.

"కమిన్"

బెల్‌బాయ్ ఆమెని వెంటబెట్టుకు వొచ్చాడు.

"హాయ్ చందా!" ముఖమంతా నవ్వు చేసుకుని ఆహ్వానించాడు.

"హాయ్ మూర్తీ!" ఆమె ఆనందంగా చూసింది.

"ప్రసిద్ధ హీరోయిన్‌కి స్వాగతం-"

"సుప్రసిద్ధ - దర్శకశ్రేష్ఠకి కృతజ్ఞతలు-"

"రా. ఇలా కూర్చో..."

ఇద్దరూ మంచంమీద కూర్చున్నారు పక్కపక్కగా.

"కాఫీ, టీ...బ్రాందీ, విస్కీ..."అడిగాడు బెల్‌బాయ్.

"చల్లటి మంచినీళ్లివ్వు. అలా తాగి ఎన్నాళ్లయిందో! ఎక్కడికి వెళ్లినా ఎప్పుడూ ఆరంజి జ్యూస్‌లూ, బీర్‌లూ... అలాగేతప్ప హాయిగా చల్లని మంచినీళ్లు తాగేందుకు లేదు. ఏం జీవితమో! నేరకపోయి హీరోయిన్ నయ్యాను. సుఖంగా షాపింగ్ వెళ్లేందుకుండదు, బయటికి రాడానికుండదు. జనం మూగిపోతారు నన్ను చూసేసరికి. నన్ను చూస్తూనే వెర్రెక్కిపోతారు."

"టాప్ హీరోయినంటే అంతే. సీతాకోకచిలక కష్టాలు సీతాకోకచిలకవి." నవ్వాడు మూర్తి చనువుగా ఆమె భుజం మీద చెయ్యివేస్తూ.

"నీ డైరెక్షన్‌లో ఓ బొమ్మలో నటించాలనుంది." అందామె.

"థాంక్స్. నీతో ఓ బొమ్మ లాగించాలని నాకూ ఉంది. ఎటొచ్చీ నిర్మాతలు భయపడుతున్నారు నిన్ను భరించగలమోలేమో అని. నిజానికి మన కాంబినేషన్‌లో వొచ్చే పిక్చరు సూపర్ హిట్టవుతుంది."

"హొట్టి సూపరా? సూపర్ డూపర్..."

"మరి నీ కాల్‌షీట్లున్నాయా?"

"హుం! జీవితం చిత్రమయినది. ఒక గొప్ప డైరెక్టరుకి బీడీ కాల్చడం తెగయిష్టమంటే ప్రజలు హర్షిస్తారా? హర్షించరు. వాళ్లకోసమూ, తక్కిన వాళ్లకోసమూ స్టేటిక్స్ ప్రెస్ సిగరెట్లు కాల్చక తప్పదు. ఇలాటి ఏకాంతం దొరికితేనే బీడీ కోరిక తీర్చుకోడం. కాని - ఎన్నాళ్లకో తప్ప దొరకదే యిలాటి ఛాన్సు? హుం. పబ్లిక్ లైఫూ, గొప్పతనమూ ఎలాటి త్యాగాలను కోరతాయి!

"నీ పిక్చరుకంటే ఎలాగోలా అడ్జస్ట్ చేయిస్తాను సెక్రటరీని బతిమాలి."

"థాంక్యూ చందా! నిజానికి నేను నిన్ను కలుసుకోవాలనుకున్నది పిక్చర్ గురించి మాట్లాడాలనే. ఓ ప్రొడ్యూసర్ నిన్ను కాంటాక్ట్ చేసి వొప్పించమన్నాడు. ఏభైలక్షలు-తక్కువనుకోవుగా?"

"నువ్వెంత చెబితే అంత. అమ్మదొంగా! విశేషం నీదగ్గర పెట్టుకుని యింతసేపూ నాచేత వాగించావా! నీకెంత యిస్తున్నాడు వాడు?"

"నాకూ యాభయ్యే. హిట్లో అని ఏడుస్తుంటే కాదనలేక పోయాను. ఓ సూపర్ హిట్టులాగి వాడి మొహానపడేసే వరకూ బంకలా నన్ను వొదిలేట్టులేదు. అన్నట్టు షూటింగ్ అమెరికాలోనూ...ఇక్కడ కాశ్మీర్‌లోనూ...బొంబేలోనూ...ఫర్లేదుగా."

"ఉహుం. స్టోరీ ఉందా?"

"పాటలున్నాయి. స్టోరీకేముంది, యిట్టే తయారు చేయించొచ్చు."

"సార్!"

టేబులువేపు చూసి ఆశ్చర్యపోయారిద్దరూ. దానిమీద-డ్రింక్, మంచింగ్‌కి జీడిపప్పులాటిది.

"మేం ఆర్డరు చెయ్యలేదుగా?"

" నా ఆనందం కోసం సర్. కాదనకండి. ప్రసిద్ధ దర్శకులు, సుప్రసిద్ధ హీరోయిన్...పక్కపక్కగా...ఒక్క ఫ్రేమ్‌లో చూస్తుంటే పరమానందం పట్టలేక పోతున్నాను. ఈ సేవకుడి చిరుకానుక కాదనకండి దయుంచి.

బాటిలు-రాయల్ శాల్యూట్. మీ అంతస్తుకి తక్కువదే. కాని ...నా తాహతు..."

"ఫర్లేదు." అంటే వాళ్ళిద్దరూ టేబులు దగ్గరకు చేరి కుర్చీల్లో కూర్చున్నారు.

అతను విస్కీ అమర్చాడు. "గ్రేట్ డైరెక్టరు మూర్తిగారికీ, గ్రేట్ హీరోయిన్ చందగారికీ నా చేతులతో గ్లాసులందించానని చెప్పుకోగలిగే భాగ్యాన్ని ప్రసాదించండి." అంటూ ఆ గ్లాసులని వారిద్దరికీ అందించాడు. డైరెక్టరుగారి సిగరెట్‌కి అగ్గిపుల్ల గీసి అంటించాడు.

మందు-మెల్లగా ఊపందుకుంటూంది.

"విస్కీ-మరీ బాగున్నట్లనిపించదే!" అంది చందన ముఖం చేదుగా పెట్టి.

"రాయల్ శాల్యూట్‌నీ చాలా మించిపోయింది నీ స్టేటస్సూ, టేస్టూ" నవ్వాడు మూర్తి.

"సార్ అండ్ మాడమ్" మెల్లగా పిలిచాడు బోయ్.

"ఏమిటి?"

"నేనంటే మీకు దయేనా?"

"ఓ యస్. నువ్వు మంచి సేవకుడివి. విశ్వాసపాత్రుడివి."

"థాంక్స్ సార్. నా జన్మ ధన్యమయింది. మరి. మీరు నాకో ఉపకారం చేసి పెట్టరూ? జీవితాంతం కుక్కలా పడుంటాను మీ పాదాల దగ్గర.."

"ఏంటి?" ముద్దగా అడిగింది చంద.

"నేను-పూర్వాశ్రమంలో రైటర్ని. నటుడ్ని. సినిమా ఛాన్సు దొరక్క-యీ హోటల్ బోయ్‌నై శాపగ్రస్త జీవితం గడుపుతున్నాను."

"నీకు సినిమా ఛాన్సు కావాలంతేనా?"

"యస్‌సర్." చేతులు జోడించాడు బెల్‌బోయ్, వినయంగా వొంగిపోయి.

"అదెంతపని? పూర్వాశ్రమంలో రైటర్ నన్నావుగా. నా నెక్స్ట్ పిక్చర్‌కి స్టోరీ, డైలాగూ నీవే."

"ధన్యోస్మి డైరెక్టరు సాబ్."

"బోయ్!"

"యస్ మాడమ్!" వినమ్రంగా నమస్కరించి ఆమె గ్లాసు నింపాడు.

"రేపు విక్రమ్ స్టూడియోలో నన్ను కలువ్. స్వాతీ మూవీస్ బ్రహ్మాజీగాడి బొమ్మకి కమేడియనింకా ఫిక్స్‌కాలేదు. నిన్ను సెట్ చేస్తాను వాడికి చెప్పి.

"థాంక్యూ వెరీమచ్ మాడమ్. థాంక్యూ"అంటూ శీర్షాసనంవేసేశాడు అతను. "ఒక్కసారి రెండు ఛాన్సులు. రైటర్‌గా...కమేడియన్‌గా...నాలాంటి లక్కీఫెలో నభూతో నభవిష్యతి..." అంటూ వొంకరలు తిరిగాడు. అతని

## చూపులేని చలాకీ

చెట్టులెక్కగలవా ఓ జోసెఫ్, గుట్టలెక్కగలవా అంటే గుట్టలేమోగాని చెట్టులుమాత్రం చలాకీగా ఎక్కుతానంటున్నాడు చూపులేని ఐప్ జోసెఫ్. కేరళలోని కొట్టాయాం జిల్లాలోని ఒక గ్రామానికి చెందిన జోసెఫ్ రెండేళ్ళవయస్సులో ఒక భయంకరమైన వ్యాధిబారిన పడి చూపుపోగొట్టుకున్నాడు. కన్నూకాలూ సరిగ్గావున్నవాళ్ళే బతకడం కష్టమైన ఈరోజుల్లో జోసెఫ్ బతుకుభారం అవుతుందనుకున్నవాళ్ళంతా ఆ తరువాత జోసెఫ్‌ను చూస్తూ రెప్పకొట్టడం మర్చిపోయారు.

ఇంతకూ విశేషమేమంటే టీనేజీలోకి ప్రవేశించిన జోసెఫ్ జోరుగా కొబ్బరిచెట్లెక్కడం నేర్చాడు. కొబ్బరిచెట్టు చూపెట్టడమే ఆలస్యం బరబరా పాక్కుంటూ చెట్టెక్కి కొబ్బరిగెలలను దించగలడు. అంటేకాదు వేళ్తోతడిమి అవి కొబ్బరిబొండాలా, కాయలా అని ఇట్టే చెప్పేయగలడు. ఇదే అతనికి జీవనాధారం అయింది. పదేళ్ళక్రితం ఒక చెట్టుపైనుండి పట్టుతప్పి పడేవరకు రోజుకు ఈజీగా 300ల చెట్లెక్కి కొబ్బరికాయలు దింపేవాడు. కాలంకలిసిరాలేదంటూ కొద్దిరోజులు తన వృత్తిని వదిలిపెట్టినా బతికేమార్గం కనబడకపోవడంతో మరలా తన పాతవృత్తిని మొదలు పెట్టకతప్పలేదు. ప్రస్తుతం రోజుకు సుమారు 200కొబ్బరిచెట్లు ఎక్కి కొబ్బరికాయలు దింపి జీవనం పోసుకుంటున్నాడు.

కామెడీకి వాళ్లు నవ్వారు.

"ప్రస్తుతం నీ బొమ్మలెన్ని?"

"పాతికో, ముప్ఫయో. మూడేళ్ళవరకూ కాల్‌షీట్లు ఖాళీ లేవట. ఎన్ని అగ్రిమెంట్లు సంతకం చేశానో...ఎన్నింటికెంత అడ్వాన్సు తీసుకున్నానో సెక్రటరీకే ఎరుక." మత్తుగా అందామె. "నీ సంగతి?"

"ఈయేటికారు చెయ్యాలి. వొచ్చే సంవత్సరం ఎనిమిది. క్షణం తీరికుండటంలేదు. ఏంపేరో, ఏండబ్బో...జీవితానికి సుఖమూ, విశ్రాంతీ మాత్రం కరువు."

"మరే. రోలెళ్లి మద్దెలతో మొరపెట్టుకున్నట్లుంది మన వ్యవహారం."అంటూనే వాచీ చూసుకుని..."బాబోయ్! చాలా వేళయింది. నేనర్జంటుగా వెళ్లిపోవాలి. నా కోసం ఎందరెదురు చూస్తున్నారో ఏమిటో..."అంటూలేచింది.

సీసాలో మిగిలిన విస్కీనలాగే గొంతులో పోసేసుకుని -"ఔను. టైము సంగతేమరచిపోయాను. నేనూ తొందరగా పోవాలి."అన్నాడతను కూడా లేస్తూ. అతనికి కిక్కొచ్చినట్లుంది. కొంచెం తూలుతున్నాడు. అతను కూడా ఆమె వెంట నడవబోతూంటే-

" నా సంగతి?" అంటూ గుర్తు చేశాడు బోయ్.

"మరచిపోను..." వొణుకుతున్న చేతితో జేబులోంచి వందరూపాయల నోటు తీసి అందించాడు.

అందుకుని - "థాంక్స్ ఫర్ ద టిప్, గ్రేట్ డైరెక్టరు!" అన్నాడు బోయ్.

"టిప్పేమీ కాదు. మొత్తం ఖర్చు నిమిత్తమే. చూడూ... నాటకం ముగిసిపోయింది. నిజంలోకొచ్చెయ్." అన్నాడు నవ్వుతూ, బుజ్జగిస్తున్నట్లుగా.

"నాటకం అయిపోయిందని నాకూ తెలుసు. ఎటొచ్చీ మీరే నిషాలోంచి నిజంలోకి రావాలి."

మూర్తికి కొంచెం కోపం వొచ్చింది. "ఏమిటా నిజం?" గద్దించాడు వొళ్లుమరచిపోయి. దానితో బోయ్‌కి కోపం వొచ్చేసింది.

"మిష్టర్! మళ్లీ గుర్తుచేస్తున్నాను. నువ్విప్పుడు డైరెక్టర్ మూర్తివి కావు. మెకానిక్ మోహన్రావ్‌వి. చందా! నువ్వూ-టాప్ హీరోయిన్ చందావి కావు. కాల్‌గర్ల్ కమలవి. నేనూ-కాబోయే కమేడియన్ కమ్ రైటర్ని కాను. నేను హోటల్ బోయ్ విశ్వాన్ని. మనం-మామూలు మనుషులమై. నాటకంలో పాత్రల సంభాషణలు కాక - జీవితపు చేదుమాటలాడుకోవల్సిన అగత్యం వొచ్చింది. కనుక నేను చెప్పేది జాగ్రత్తగా వినండి..."

అతనూ ఆమే విచిత్రంగానూ భయంగానూ చూస్తున్నారు విశ్యంవేపు. ఎందుకో వీరి గుండెలు దడదడలాడుతున్నయ్.

"డియర్ మోహన్! నువ్వు పెద్ద డైరెక్టర్‌వయిపోవాలని వున్నవూరినీ, కన్నవారినీ వొదిలి మద్రాసు వొచ్చావు. నీ నాటకానుభవం స్టూడియోగేట్లని దాటించలేకపోయింది. భంగపడ్డావు.

కమలా! పరిషత్ నాటికల్లో కప్పులు కొట్టావని -ఆశతో...సినిమా స్టారువైపోవాలని చెన్నపట్నం చేరావు. నీ కప్పులు నిన్ను తారగా మేకప్ చేయలేకపోయాయి. నీ ప్రతిభ-ప్రొడ్యూసర్, డైరెక్టర్...తదితరుల పడకగదులు దాటి బయటకు రాలేకపోయింది.

నేనూ ఆశోపహతుడినే. రైటర్‌నో, కమేడియన్‌నో కావాలని యిక్కడికి వొచ్చి ఏమీ కాలేకపోయాను.

విచిత్రంగా-ముగ్గురమూ సముద్రంలో పడి చావాలని మెరీనా బీచ్ చేరుకున్నాం ఒకే సమయంలో. సినిమా ఛాన్సులు తగలక సూయిసైడ్ చేసుకుందామనుకున్న మనం

"మిష్టర్!
మళ్లీ గుర్తుచేస్తున్నాను.
నువ్విప్పుడు డైరెక్టర్ మూర్తివి
కావు. మెకానిక్ మోహన్రావ్‌వి. చందా!
నువ్వు-టాప్ హీరోయిన్ చందావి కావు.
కాల్‌గర్ల్ కమలవి. నేనూ-కాబోయే కమేడి
యన్ కమ్ రైటర్ని కాను. నేను హోటల్
బోయ్ విశ్వాన్ని. మనం-మామూలు మను
షులమై. నాటకంలో పాత్రల సంభాష
ణలు కాక - జీవితపు చేదుమాట
లాడుకోవల్సిన అగత్యం
వొచ్చింది.

ఒకరి కథ, వ్యథా మిగిలినవారికి వెళ్లబోసుకున్నాం. అలాగ సన్నిహితులమయ్యాం. ఆ రాత్రి మనం చాలా మాట్లాడుకున్నాం. ఫలితంగా...ఆత్మహత్య చేసుకోకూడదనీ...బతికే సాధించాలనీ నిర్ణయించుకున్నాం. రేపు మనకి సినిమా ఛాన్సు రావొచ్చు. కనుక-రేపటి వరకూ బతికుండాలి. అందుకేదో బతుకు తెరవు చూసుకోవాలి. సినిమా అవకాశం లభించేవరకూ పక్కదారి బతుకయినా బతికి తీరాలి. అది మన నిర్ణయం. అందుకే- డైరెక్టరు కావలసిన మోహన్ -మెకానిక్‌గా...హీరోయినో, తారో కావలసిన కమల కాల్‌గర్ల్‌గా...రైటరు కావలసిన నేను 'వెయిటర్‌గా-అవతారాలెత్తి మద్రాసులో అజ్ఞాతవాసం చేస్తూ వొచ్చాం. ఐతే మనని నరనరాలా పట్టిన సినీవ్యామోహం మాత్రం వదలలేదు. అందుచేత ఏదోలా బతికెయ్యగలుగుతున్నా - మనలో అసంతృప్తి. ఏమీ సాధించలేకపోయామన్న బాధ. సినిమాల్లోకి వెళ్లలేకపోయామన్న దుఃఖమూ అశాంతీ. ఇది గమనించి - నేనో చిన్ననాటకం రాశాను. దానికి - మోహన్ రూపుదిద్దాడు. ఆ నాటకంలో హీరోయిన్ చంద. హీరో - మోహన్. నేను ఉప పాత్రధారిని.

ఐదునక్షత్రాల హోటలు కెదురుగా ఉన్న అతి సామాన్యమయిన - నేను పనిచేసే హోటల్ రూమే మన నాటకానికో వేదిక. నా తిప్పలు నేను పడుతూ- మీ పరిస్థితుల్లో అద్దె చెల్లించలేరని...ఆగదిని దొంగతనంగా ఏర్పాటు చేసే పనిని నేను తీసుకున్నాను. మిమ్మల్ని దొంగదారిన గదిలో చేర్చడం, ఇక్కడ అన్నీ అమర్చడం...నాటకం రసభంగంగాకుండా సజావుగా సాగి సంతృప్తిగా సమాప్తమయ్యేలా చూడడం - నా భుజాలమీద వేసుకున్నాను, మన మీద జాలికొద్దీ..."

"తెలిసిన కథని తవ్వి పొయ్యడందేనికీ తలనొప్పి..." విసుక్కున్నాడు మోహన్.

"అవసరం వొచ్చింది కనుకనే. నిజానికి మనవి ఆత్మవంచన బతుకులు. మన బతుకులకాధారం అందమయిన ఆత్మవంచనే నిజం చెప్పాలంటే. మంచి చెడులమాట అటుంచితే...జీవితంలో దగాపడిన వాళ్లు కలలలోనైనా గెలవాలనుకుంటారు. వాస్తవంలో ఓడిపోయేవారు నాటకంలోనేనా రాణించాలనుకుంటారు. ఈ కలతో నాటకాలు కూడా కొందరికత్యవసరాలే. ప్రాణాధారాలే. జీవనం నిలిపేవే..."

"నిజమే. ఈ కలలో నాటకాలే లేకపోతే...నేనెప్పుడో చచ్చిపోయేదాన్ని వేశ్యాజీవితంలోని చేదుని భరించలేక . ఈ నాటకంలో సినిమా తీపిని చూపుతూ జీవితాన్ని మభ్యపెడుతున్నాను."

"నీ మాటలక్షరసత్యాలే. సందేహంలేదు. బలహీనతేకావొచ్చు, కాని...నెలకోసారి యిక్కడ కొన్ని నిముషాలపాటు గ్రేట్ డైరెక్టరులా నటించుకోకపోతే నాకు బతుకు శూన్యమే. ఆ కొద్ది నిముషాలూ నన్నునేనూ, నన్ను మీరూ కూడా చేసే అందమయిన మోసంలో...నన్నుంచే తీయని భ్రమలో ఎంత ఆనందమని! అది అమూల్యం. అప్పటికెవరుగొప్ప డైరెక్టరయితే వారిలో పరకాయప్రవేశంచేసి...బాస్‌నైపోయి...ఆ నిముషాలలో నాకు లభించేది బ్రహ్మానందమే."

"నాకూ అంతే. ఈ నాటకంలో ఎప్పుడూ నేను టాప్ హీరోయిన్‌నే. నిజం చెబుతున్నాను. అందమయిన కలలాటి యీ చక్కని నాటకం కోసమే నేను నెలంతా బతుకుతున్నానంటే అతిశయోక్తికాదు, అబద్ధమూ కాదు. లేకపోతే...కాల్‌గర్ల్‌గా బతకలేక ఎప్పుడో చచ్చిపోయేదాన్ని." కమల కంఠం రుద్ధమైంది.

"నేనర్థం చేసుకోగలను కానీ....కాళీసీసా...వేరుసెనగపప్పు...ఆటోఛార్జీలు...అన్నీ పెరిగిపోయాయి. వెరశి మన నాటకం చాలా ఖరీదయిపోయింది."వెలిబుచ్చాడు విశ్వం.

"ఎంతయినా కానీ మనకి నిజంగా తెరభాగ్యం కలిగే వరకూ యీ అందమయిన తియ్యని నాటకం సాగవలసిందే. కావాలంటే ఏ అవసరాలో మానుకుని మరికొంత వేసుకుందాం. ఈ నాటమేలేకపోతే నేను బతకలేను-" ఏడ్చినంత పనిచేశాడు మూర్తి.

"ఔను. నాటకం మానొద్దు. నెల్లాళ్లూ కాక బతుకు బతకగలిగేది - నెలకోసారయినా యీ నాటకంలో కాస్సేపు హంసలా జీవించగలుగుతూండడం వల్లనే. ఈ నాటకం మనకి ప్రాణావసరమే. ఈ నాటకాన్ని చంపుకుంటే మనమే చచ్చిపోతాం" భోరుమంది కమల.

విశ్యంలోని రచయిత నివ్వెరపాటుతో మిగిలిపోయాడు.

రూపాయి విలువ తరుగుతున్న కొద్దీ వస్తువుల వెలలేకాదు, కలల ఖరీదులు కూడా పెరిగిపోతాయి! ఐనా మనుషులు కలలని వొదులుకోలేరు, జీవితాన్నయినా త్యాగం చేసుకుంటారుకాని.

ఎందుకంటే - యిది మాయా మేయ జగంబు!

## 'భారత్'తో సమస్యలు 'బంద్'

స్వాతంత్ర్యం వచ్చి యాభైఏళ్ళుఅయినా, ఇండియాను చుట్టుముట్టిన పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగం, వేర్పాటువాదం వంటి సమస్యలను తరిమికొట్టడమెలాగా?అంటూ మేధావులు తలపట్టుకోనవసరంలేదు, పరిష్కారం "వెరీసింపుల్" అంటూ ఇటీవల ఓ దైవసూచన చేశారట శ్రీశ్రీశ్రీ శంకరాచార్యస్వామి మాధవానంద సరస్వతి. ఇంగ్లీషుదొరలు మనదేశాన్ని వదిలివెళ్లిపోయినా వాళ్ళు పెట్టిన 'ఇండియా' ను మనం కీర్తన చేయడమే సకలసమస్యలకు మూలమట. అందుకే ఇప్పటికైనా కళ్ళు తెరచి మనదేశాన్ని "ఇండియా" ఊసెత్తకుండా "భారత్"అని మాత్రమే పిలుచుకంటే దేశప్రజలంతా భోగభాగ్యాలల్లో తులతూగుతూ అష్టసౌఖ్యాలూ అనుభవించడగలరని ఇటీవల ఢిల్లీలో జరిగిన ఒక సభలో మాధవానంద సరస్వతి మధురమైన మాటలు చెప్పారు. కాని ఎవరూ వినిపించుకున్నట్టులేరు?